# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

శనివారం, 19 జూలై 2024 www.prajaaswaramdaily.com 2PM


## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎదురుకాల్పులు



### పలువురు మావోయిస్టులు మృతి

హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి ఎదురు కాల్పులు కలకలం రేపాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఎదురుకాల్పుల్లో కొందరు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భారీగా ఆయుధ సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిల్లు కట్టమన్నందుకు విద్యుత్ సిబ్బందిపై దాడి

హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : విద్యుత్ బకాయిలు చెల్లించాలని వచ్చిన సిబ్బంది మీద యువకుడు దాడి చేసిన ఘటన హైదరాబాద్-సనత్ నగర్లో జరిగింది. విద్యుత్ బకాయిలు రూ. 6,858 చెల్లించాలని సాయి గణేష్ అనే విద్యుత్ సిబ్బంది ఇంటి యజమాని రాములుని అడిగాడు. బిల్లు కట్టడానికి యజమాని నిరాకరించడంతో.. విద్యుత్ సిబ్బంది కరెంటు కట్ చేశారు. దీంతో యజమాని కుమారుడు కిక్ బాక్సర్ అయిన మురళీదర్ రావు(19) విద్యుత్ సిబ్బందిపై దాడి చేసి పిడి గుద్దులు కురిపించాడు.





# వాన గండం..!

## తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ అలర్ట్

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఏపీ ముంచెత్తుతున్న వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- దవలేశ్వరం వద్ద గోదావరి ఉధ్రుతి
- తెలంగాణలో పది జిల్లాలకు హెచ్చరిక
- నేడు, రేపు అప్రమత్తంగా ఉండాలని సూచన

**హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం)**

తెలుగు రాష్ట్రాలకు వాన ముప్పు భయపెడుతున్నది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఏపీలోని పలు ప్రాంతాల్లో గురువారం నుంచే భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధ్ధృతి పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10.8 అడుగులకు చేరుకుంది. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి.

అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. పాడేరు, జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో రోడ్లు తెగిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు నేడు, రేపు సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. జిల్లాలో విద్యాసంస్థలకు నేడు కలెక్టర్ సెలవు ప్రకటివంచారు. రైవాడ, కొనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది. కల్యాణపులోవ రిజర్వాయర్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని సర్పా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలివేరు, జల్లేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది.

### తెలంగాణకు అలర్ట్..

తెలంగాణలోనూ నేడు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, కుమురంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న-సిరిసిల్ల, జయశంకర్-భూపాలపల్లి తదితర జిల్లాలను అలర్ట్ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఏకంగా 20 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసే అవకాశముందని అప్రమత్తం చేసింది. ఒకేసారి వరద ముంచుకురావడం, రోడ్లు, లోలెవల్ వంతెనలు మునిగిపోవడం, కొట్టుకుపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం జరగవచ్అని ఐఎండీ హెచ్చరించింది. కాగా, గురువారం భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో 11.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పలు జిల్లాల్లోనూ ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.


మరోవైపు, తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో చెరువులు, కుంటలు, వాగులు వర్షం నీటితో నిండు కుండలా తలపిస్తున్నాయి. తెలంగాణ నయాగరా పేరుగాంచిన ములుగులోని బోగత జలపాతాల వద్ద అత్యంత ప్రమాదకరంగా వరద ప్రవహిస్తోంది. మరోవైపు రాత్రి కురిసిన వర్షానికి కాగజ్‌నగర్ లోని ద్వారకా నగర్ లోతట్టు ప్రాంతాలు కావడంతో ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అక్కడి ప్రజలు



## హుస్సేన్‌సాగర్‌కు భారీగా వరద!

### 513 అడుగులు దాటిన నీటి మట్టం

హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి హుస్సేన్ సాగర్‌లోకి భారీగా వర్షపు నీరు చేరుతోంది. ఈ క్రమంలోనే పరివాహక ప్రాంత ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. హుస్సేన్‌సాగర్ జలాశం పూర్తిస్థాయి నీటి మట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటిమట్టం 513.21 అడుగులకు వరద నీరు చేరింది. మరోవైపు నీటి మట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలన చేశారు.



## పెద్దవాగు ప్రాజెక్టుకు గండి

**నీట మునిగిన వేలాది ఎకరాలు ◆ వరదలో కొట్టుకుపోయిన వందలాది పశువులు**



**హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) :** భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. వేలాది ఎకరాల్లో పంట దెబ్బతింది. పశువులు కొట్టుకుపోయాయి. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక పరుగులు తీశారు. గురువారం రికార్డు స్థాయిలో 109.3 మిల్లీమీటర్ల వర్షపాతానికి.. ప్రాజెక్టు సామర్థ్యానికి మించి వరద నీరు వచ్చి చేరింది. మునుపెన్నడూ లేని విధంగా ప్రాజెక్టు ఆనకట్టలు మీదుగా వరద నీరు పొంగి ప్రవహించింది. ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని నిరవధికంగా విడుదల చేస్తున్న ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో రాత్రికి ప్రాజెక్టు కుడి వైపు తుముకి భారీ గండిపడి ఆనకట్ట వరదలో కొట్టుకుపోయింది. దీంతో దిగువున ఉన్న వందలాది పొలాలన్నీ వాగులుగా మారగా.. పలు గ్రామాలు జలమయమయ్యాయి.

### భద్రాచలం వద్ద..

ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం రేవంత్ అమెరికా పర్యటన ఖరారు



హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి

## ఏ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : రాష్ట్ర ప్రజలను, రైతులు సీఎం, మంత్రులు రైతులను మాయ చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అంతా మేమే చేశాం.. కేసీఆర్ హయాంలో ఏం జరగలేదన్నట్టుగా మాట్లాడుతున్నారని సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ వాళ్ళ అబద్దాలు చూసి గోబెల్స్ బతికి ఉంటె ఆత్మహత్య చేసుకునే వారన్నారు. ఈ ప్రభుత్వం రైతుల రుణ మాఫీ కోసం విడుదల చేసింది రూ.6 వేల కోట్ల రూపాయలు మాత్రమే అన్నారు. ఇది రుణాలున్న రైతుల్లో 30 శాతం.. డబ్బుల పరంగా చూస్తే 20 శాతం మాత్రమే అన్నారు. రైతులకు కాంగ్రెస్ గోరంత చేసి కొండంతగా గొప్పలు చెప్పుకుంటోందన్నారు.

కేసీఆర్ హయాంలో మొదటి విడతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ కింద చెల్లించామన్నారు. రెండో విడతలో రూ.19 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీకి సిద్ధంగా ఉంచుకుని 12 వేల కోట్లు చెల్లించామన్నారు. ఇంకా ఏడు వేల కోట్లు కాంగ్రెస్ ఈసీకి చేసిన



ఫిర్యాదుతో చెల్లించకుండా మిగిలి పోయాయన్నారు. ఆ ఏడు వేల కోట్లు మంత్రుల కాంట్రాక్టు సంస్థలకు వెళ్లాయన్నారు. లక్ష లోపు రుణాల మొత్తం కేసీఆర్ హయాంలో రూ.19 వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ.6 వేల కోట్లకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. ఎవర్ని మోసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆంక్షల పేరిట రైతుల రుణ మాఫీని కొందరికే కాంగ్రెస్ సర్కారు పరిమితం చేసిందన్నారు. కేసీఆర్ హయాంలో రైతుల అకౌంట్లలోకి పదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు చేరాయని.. రూ.70 వేల కోట్లు రైతు బంధు కింద కేసీఆర్ రైతులకిచ్చారన్నారు. రూ.30 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ కింద ఇచ్చారని.. రూ.7 వేల కోట్లు లక్షా 20 వేల మంది రైతుల కుటుంబాలకు బీమా కింద చెల్లించారన్నారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయాంలో రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ సర్కారు రావడంతో రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రుణమాఫీని ఏ ఆంక్షలు లేకండా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## హరీశ్ అడిగితేనే టైం ఇచ్చా..

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



హైదరాబాద్, జూలై 19 (ప్రజాస్వరం) : ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఓ న్యూస్ చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన స్పీకర్.. 10 ఏళ్లు ఈ తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ సంపూర్ణమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి అని వారు వస్తే నేను సంతోషిస్తానన్నారు. కేసీఆర్ సభకు వచ్చి తన సూచనలు చేస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారని తాను కూడా మనస్ఫూర్తిగా కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానిస్తున్నానన్నారు. కేటీఆర్ తో ఉన్న స్నేహం వల్ల బీఆర్ఎస్ నేతలకు అపాయింట్ మెంట్ ఇచ్చి బీజేపీ వాళ్లకు ఇవ్వలేదనే విమర్శలను స్పీకర్ ఖండించారు. ఇది అవాస్తవం అన్నారు. తనకు ఫోన్ చేసింది కేటీఆర్ కాదని హరీశ్ రావు ఫోన్ చేసి రిప్రజెంటేషన్ ఇస్తామని కోరారన్నారు. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత హరీశ్ రావు కీలక నేత అని సంచలన వ్యాఖ్యలు చేశారు.